జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
గురువారం 04-11-2025




# పోటాపోటీ

- సగటున ఒక్కో స్థానంలో ఆరుగురి పోటీ
- ముగిసిన మొదటి విడత నామినేషన్ల ఉపసంహరణ

కరీంనగర్ బ్యూరో, డిసెంబరు 3

జిల్లాలో సర్పంచ్ ఎన్నికలకు పోటాపోటీ నెలకొంది. గత నెల 25న పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఆ మరునాడు నుంచే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. జిల్లాలో మూడు విడతలుగా పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు ఈసీ షెడ్యూల్ జారీ చేసింది. దీంతో గత నెల 27 నుంచి 29 వరకు మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. మొదటి విడత ఎన్నికలు ఈనెల 11న, రెండో విడతలో 14వ తేదీన, మూడో విడతకు సంబంధించి 17వ తేదీన పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా సర్పంచ్ స్థానాలకు పోటీపడుతున్న అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. ఇప్పటికే వారికి ప్రధాన పార్టీల ముఖ్య నాయకుల మద్దతు లభించగా ఎన్నికల్లో సత్తాచాటేందుకు అన్ని అస్త్రాలను ఉపయోగిస్తున్నారు. రిజర్వేషన్ల వారీగా గెలుపు గుర్రాలకే అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు మద్దతు తెలుపగా తమ శాయశక్తుల ప్రయత్నిస్తూ ఎన్నికల్లో గెలుపొందేందుకు అభ్యర్థులు ఉవ్విళ్లూరుతున్నారు. ఒక వేళ సర్పంచ్ ఎన్నికల్లో ఓడినా రాబోయే జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల్లోనైన పైచేయిసాధించాలనే తపనతో అధికశాతం మంది అభ్యర్థులు ఉన్నారు. ఇందు కోసం ఇప్పటి నుంచే వారు తమ ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. ఎలాగైనా స్థానిక ఎన్నికల్లో గెలుపొందాలనే పట్టుదలతో ఉన్న అభ్యర్థులు సర్పంచ్ కాకపోతే ఎంపీటీసీ, జడ్పీటీసీలుగానైనా ఎన్నికవ్వాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందు కోసం గ్రామాల ప్రజలను తమ వైపు ఆకర్షించేలా ప్రత్యేక కార్యాచరణ చేపడుతూ వస్తున్నారు. మొత్తంగా ఈసారి ఎన్నికలను మిస్ చేసుకోవద్దనే దృఢమైన లక్ష్యంతో అభ్యర్థులు పోటీపడుతుండడం గమనార్హం.

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని
- పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), డిసెంబర్ 03: పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి రాం రెడ్డి, ఎన్నికల సాధారణ పరిశీలకులు నరసింహారెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు అందేలా రిటర్నింగ్ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు.

మిగతా 6లో...

## దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలి

-త్వరలో యూడీఐడీ కేంద్రం సేవలు అందుబాటులోకి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
-ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం
- ఆటల పోటీల నిర్వహణ
-బ్యాంక్ లింకేజ్ రుణాల అందజేత

మిగతా 3లో...



# సమాజాభివృద్ధిలో న్యాయవాదుల పాత్ర చాలా ప్రశంసనీయం

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 3( ప్రజాజ్యోతి):** సమాజాభివృద్ధిలో న్యాయవాదుల యొక్క పాత్ర చాలా ప్రశంసనీయమైనదని, సమాజ శ్రేయస్సు కోరే వారిలో న్యాయవాదులు ముందుంటారని రని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. జాతీయ న్యాయవాదుల దినోత్సవాన్ని పురస్కరించుకొని 6వ తరగతి విద్యార్థులు జిల్లా కోర్టు సందర్శనకు బయలుదేరే ముందు వారితో ముఖాముఖి నిర్వహించి వారితో మాట్లాడారు. భారతదేశ మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ జయంతిని పురస్కరించుకొని నేడు మన దేశవ్యాప్తంగా న్యాయమాదుల దినోత్సవాన్ని చాలా గొప్పగా నిర్వహించుకుంటారని తెలిపారు. న్యాయవాదుల సమాజాభివృద్ధికి దీక్ష్సూచిగా ఉంటారని




తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలువురు న్యాయవాదులను కోర్టు ఆవరణలో కలిసి న్యాయ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వికలాంగులను కించపరచద్దు మనోధైర్యాన్ని నింపాలి

### మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్

**కాల్వ శ్రీరాంపూర్. డిసెంబర్ 3.(ప్రజా జ్యోతి):** వికలాంగులను. కించ పరచవద్దని. వారికి మనోధైర్యాన్ని నింపితే. వారిలో ఉన్న కలలను వెలికి తీసిన వారమైతామని. మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో. బుధవారం రోజున. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని. ఈ ఆర్ పి. సుమలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయు రాళ్లు. సునీత. సుమలత. స్వప్న. సీఆర్పీలు. వికలాంగులు .వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# బుజ్జగింపులతో విత్‌డ్రాలు! చేసుకుంటున్న సర్పంచ్ అభ్యర్థులు

**వేములవాడ నవంబర్,3:ప్రజాజ్యోతి:** వేములవాడ బొల్లారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆదేశాలతో బుజ్జగింపుల పర్వం ఫలించింది. వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామ పంచాయతీ ఎన్నికల బరి నుంచి సర్పంచ్ అభ్యర్థి మురుగం శ్రీలత అనిల్ ఉపసంహరించుకున్నారు. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అయిన ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు, పార్టీ ఐక్యత కోసం శ్రీలత అనిల్ తన అభ్యర్థిత్వాన్ని విత్‌డ్రా చేసుకున్నారు. ఈ సందర్భంగా మురుగం శ్రీలత అనిల్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఇరువాలా లావణ్య మల్లేశం ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా ఏకమై, బొల్లారంలో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కీలక పరిణామం వెనుక మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ఆదిల్ పాషా, ఈసంపల్లి పరుశురాం, బుర్ర నారాయణ, షేక్ జావిద్, సుద్దాల కైలాసం, గుర్రం చంద్రయ్య తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తల కృషి ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ విత్‌డ్రా, కాంగ్రెస్ పార్టీ బలాన్ని పెంచే దిశగా చేసిన వ్యూహాత్మక ప్రయత్నంగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# అన్నాడి శాంతమ్మకి నివాళులు అర్పించిన మోతె రాజిరెడ్డి

### టి,ఎన్,ఎస్,ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి ):** తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షులు అన్నాడి నరేందర్ రెడ్డి నానమ్మ అన్నాడి శాంతమ్మ ఇటీవల స్వర్గస్తులైనారు వారి దశ దినకర్మ రోజు సందర్బంగా బుధవారం వారి స్వగ్రామం గన్నేరువరం మండలం చొక్కారావుపల్లి గ్రామంలో వారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పించిన మోతె రాజిరెడ్డి టిఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు %డ%



వేములడ నియోజకవర్గ అడాహాక్ కమిటీ సభ్యులు మోతె రాజిరెడ్డి. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు అన్నాడి నరేందర్ రెడ్డి,కిరణ్,ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక పోరులో జర్నలిస్ట్ ముందడుగు

### - అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తానంటున్నాడు

**రామడుగు,నవంబర్03,( ప్రజా జ్యోతి) :** ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ స్థానిక పోరుకు సై అంటున్నాడు. రామడుగు మండల కేంద్రానికి చెందిన తోట కృష్ణ జర్నలిస్టుగా వృత్తి చేస్తున్నప్పటికీ స్థానిక సర్పంచ్ పోరిలో బరిలో నిలిచి అందర్నీ అబ్బురపరుస్తున్నాడు. అవకాశం ఇవ్వండి అభివృద్ధి



జర్నలిస్టుగా తనకు గ్రామం మీద పూర్తి అవగాహన ఉన్నదని ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తానని ఓటర్ మహాశయులను అభ్యర్థిస్తున్నాడు.ఎమ్మెల్యే, ఎంపీ నుండి వచ్చే నిధులను దుర్వినియోగం చేయకుండా గ్రామాన్ని అభివృద్ధి చేస్తానంటున్నాడు.రెండుసార్లుగా చేసి చూపిస్తానంటూ ఓటర్ మహాశయులకు సవాల్ విసురుతున్నాడు.గ్రామంలో సమస్యలు ఎక్కడెక్కడ ఉన్నాయో ఒక ఓడించినప్పటికీ నమ్మకంతో మళ్లీ ప్రజల ముందుకు వచ్చి ఓట్లను అభ్యర్థిస్తున్నాడు.

# అంగరంగ వైభవంగా అమ్మవారి నగర సంకీర్తన

### ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు




**చొప్పదండి, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయం తృతీయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం నగర సంకీర్తన అంగరంగ వైభవంగా నిర్వహించారు. జ్ఞాన సరస్వతి ఆలయం నుండి సంకీర్తన మొదలై ఎన్టీఆర్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, హనుమాన్ దేవాలయం మీదుగా జ్ఞాన సరస్వతి ఆలయానికి పురవీధుల గుండా చేరింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా వద్ద పలు పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. చొప్పదండి పట్టణంలోని సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల, గీత విద్యాలయం, శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్, ఆర్నకొండ అక్షయ పాఠశాల, విద్యానికేతన్, ఆకాష్ పబ్లిక్ స్కూల్, రామడుగు మండలం గోపాల్ రావు పేట శ్రీ ప్రగతి పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపర్లను ఆకట్టుకున్నాయి. జాన్సన్ గ్లోబల్ విద్యార్థిని శార్వాణి ప్రదర్శించిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు వారి దాండియా కోలాటం ఆటపాటలతో అమ్మవారి పాటల నామస్మరణతో పురవీధులగుంట నగర సంకీర్తన కొనసాగగా అశేష భక్తులు అమ్మవారిని దర్శించుకొని తరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి ,శ్రీ భాష్యం నవీన్ కుమార్ లు భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయంలో అన్నప్రసాద వితరణ నిర్వహించగా అశేష భక్తులు పాల్గొని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు పుల్యాల లక్ష్మారెడ్డి, మండల శాఖ అధ్యక్షులు గుర్రం ఆనందరెడ్డి, తిప్పర్తి శ్రీనివాస్, తమ్మాడి కనకరాజు, మేడిశంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్‌లో కాసోజు శ్రీకాంతాచారి కి ఘన నివాళి

**ముస్తాబాద్,డిసెంబర్ 3( ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ మండల కేంద్రంలో మంగళవారం మండల స్వర్ణకారుల



సంఘం అధ్యక్షుడు చింతోజి బాలయ్య ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 16వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసిఘనంగానివాళులర్పించారు. జాగృతినాయకులు మాట్లాడుతూ%ొ% శ్రీకాంతాచారి ప్రాణ త్యాగం యావత్ దేశ ప్రజలను తెలంగాణ ఉద్యమం వైపు మేలుకొలిపింది. ఆయన అమరత్వం తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ప్రాణమే. ఆయన త్యాగాన్ని ఈ గడ్డ ఎప్పటికీ మరచిపోదు. శ్రీకాంతాచారి చూపిన మార్గంలో తెలంగాణ జాగృతి ముందుకు సాగుతోంది" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో సిహెచ్ బాలయ్య, అనిల్, సతీష్, సత్యం, శంకర్ చారి, కిషన్, హనుమయ్య, రవి, సత్యం, సంతోష్ తదితరులు పాల్గొన్న.

# దిగ్విజయంగా రెండు సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**వేములవాడనవంబర్ 3: ప్రజాజ్యోతి:**ఆది శ్రీనివాస్ 35సంవత్సరాలుగా



రాజకీయ జీవితంలో ఎన్నో అటుపోట్లు ఎదుర్కొని నిలబడి తన లక్ష్యం ప్రజల సేవ పరమవాదిగా నీలాదొక్కు కొని అనుకొన్న లక్ష్యం చేరుకొన్నప్పటికి గెలిచినా ప్రజలే నా జీవితముల సేవ నే తన మార్గముగా నిత్యం గెలిచినా నాటినుండి ఏ ఒక్క రోజు అలుపెరుగని నాయకుడు గా నాయకులు ప్రశంసలు మరియు అందరి చూపు వేములవాడ వైపు తిరిగే విదంగా నాయకత్వం తో వేములవాడ అభివృద్ధికి సహకారం చేస్తున్నాడు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ పరామర్శ



మానకొండూర్ డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి): మానకొండూర్ మండలంలోని శ్రీనివాస్ నగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కూన శంకర్ మాతృమూర్తి బుధవారం రోజున మృతి చెందగ మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆరేపల్లి మోహన్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## దివ్యాంగుల తల్లిదండ్రులు మనో ధైర్యాన్ని కలిగి ఉండాలి

చొప్పదండి , డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి): దివ్యాంగుల తల్లిదండ్రులు



మనోధైర్యాన్ని మనినిబరాన్ని కలిగి ఉండాలని మండల విద్యాధికారి పి.మోహన్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా భవిత కేంద్రంలో దివ్యాంగులకు క్రీడా పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేసిన అనంతరం వారు మాట్లాడారు. ప్రభుత్వం దివ్యాంగుల కోసం చేపడుతున్న వసతులను వినియోగించుకోవాలని కోరారు. వారికి మేమున్నామని భరోసాను కల్పించాలని సూచించారు. దివ్యాంగుల కోటాలో ఉద్యోగాలు కూడా సంపాదించే అవకాశం ఉందని, తల్లిదండ్రులు వారిని చిన్నచూపు చూడవద్దని కోరారు. జిల్లా కలెక్టర్ వీరి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు .పలువురు తల్లిదండ్రులు సదరం సర్టిఫికెట్ ఉన్న ఇప్పటివరకు వికలాంగులకు పింఛన్లు రావడంలేదని తెలపడంతో మండల విద్యాధికారి, మున్సిపల్ కమిషనర్ స్పందించి కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా భవిత కేంద్రంలో ఉపాధ్యాయులుగా విద్యను అందిస్తున్న వారి సేవలను అధికారులు, తల్లిదండ్రుల సంఘం ప్రశంసించారు. భవిత ఉపాధ్యాయులు పెద్ది శ్రీనివాస్ ,కట్టెకోల పద్మ, సహాయకురాలు అనుమండ్ల లత లను స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ జలీల్, పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జలీల్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, రామస్వామి, రుక్మాపూర్ పాఠశాల జూనియర్ సహాయకులు ఉదయ్, సిఆర్పిలు అశోక్, శ్రీనివాస్, ఎం ఐ సి దుర్గం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవుళ్ళ పై ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండించిన బీజేపీ రాష్ట్ర నాయకుడు ప్రతాప రామక్రిష్ణ,

వేములవాడ నవంబర్:3 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళ పై



చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప్ రామకృష్ణ హిందూ దేవుళ్ళపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతకరమని బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ గారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ హిందుత్వ వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని రామకృష్ణ దయబట్టారు హిందువుల్లో ఐక్యత లేదన్న భావనతో మైనార్టీ ఓట్లను ఏకపక్షంగా రాబట్టుకోవాలన్న ఆశతో రేవంత్ రెడ్డి ఈ ఈ విధంగా మాట్లాడారు మళ్ళీ ఇంకోసారి హిందూ దేవుళ్ళ పై గాని హిందువులపై గాని ఇలాంటి పిచ్చి వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని రామకృష్ణ మండిపడ్డారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యం తో ముందుకు వెళ్లాలి

**-త్వరలో యూడీఐడీ కేంద్రం సేవలు అందుబాటులోకి-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం-ఆటల పోటీల నిర్వహణ**

**-బ్యాంక్ లింకేజ్ రుణాల అందజేత**




రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ - 03 (ప్రజాజ్యోతి): దివ్యాంగులు ఆత్మస్థైర్యం తో ముందుకు వెళ్లాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఆటల పోటీల కార్యక్రమం బుధవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని, ఆటల పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. దివ్యాంగులు అందరితో పాటు చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో సెర్ప్ ఆధ్వర్యంలో త్వరలో యూడీఐడీ కేంద్రం అందుబాటులోకి రానున్నదని తెలిపారు. దానిలో పూర్తిస్థాయిలో సేవలు అందుతాయని పేర్కొన్నారు. డే కేర్ సెంటర్ సేవలు సైతం త్వరగా అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. రెగ్యులర్ గా శిబిరాలు నిర్వహిస్తూ అలింకో ద్వారా సహాయ ఉపకరణాలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం సిరిసిల్ల పట్టణానికి చెందిన శ్రీ లక్ష్మీ వికలాంగుల సంఘానికి ఎస్ బీ ఐ ఆధ్వర్యంలో రూ. 8 లక్షల బ్యాంక్ లింకేజ్ రుణం పత్రాన్ని ఆ సంఘం బాధ్యులకు ఇంచార్జి కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులను సన్మానించారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయన చైతన్యం కావాలి అందరికీ స్ఫూర్తిదాయకం

**- వినూత్న రీతిలో ఎన్నికల అభ్యర్థులకు స్వాగతం పలుకుతున్న మల్లయ్య**

**- ఆయన తీరుపై హర్షం వ్యక్తం చేస్తున్న ఓటర్ మహాశయులు**



రామడుగు,నవంబర్03(ప్రజా జ్యోతి): ఆయనకు వచ్చిన చైతన్యం ఓటర్ మహాశయులందరికీ ఒక స్ఫూర్తిదాయకంగా ఉండాలి. సర్పంచ్ ఎన్నికలలో భాగంగా రామడుగు మండల కేంద్రానికి చెందిన జవ్వాజి మల్లయ్య స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగానే అభ్యర్థులకు విజ్ఞప్తి చేస్తూ తన ఇంటి గోడకు ఒక కరపత్రం అంటించాడు.నా ఇంటికి వస్తే ఓటును అభ్యర్థించండి తప్ప మా ఓట్లు ఎలాంటి మద్యం, డబ్బులకు ప్రలోభాలు పెట్టకుండా ఏదీ కూడా మేము తీసుకోమంటూ స్వచ్ఛందంగా మా ఓటును స్వేచ్ఛగా నచ్చిన వారికివేసుకుంటామనిరాతపూర్వకంగా తెలుపుతున్నారు. ఈయనపెట్టినపోస్టుఇప్పుడుసోషల్‌మీడియాలోవైరల్‌గా మారింది.ఆయనకు వచ్చిన చైతన్యం ప్రతి ఓటర్ మహాశయులకు స్ఫూర్తిదాయకం కావాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# భవిత సెంటర్ కు దివ్యాంగ విద్యార్థులు రెగ్యులర్‌గా హాజరు కావాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-భవిత సెంటర్ లో విద్యార్థుల సంఖ్య పెంచాలి**

**- నూతన భవిత సెంటర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజాజ్యోతి), డిసెంబర్-03: భవిత సెంటర్ కు దివ్యాంగ విద్యార్థులు రెగ్యులర్ గా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల ఆవరణలో నిర్మించిన నూతన భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భవిత సెంటర్ లో రిజిస్టరైన విద్యార్థులు తప్పనిసరిగా సోమవారం నుంచి శుక్రవారం వరకు భవిత సెంటర్ కు రావాలని, వారం రోజులలో రెండు సార్లు విద్యార్థులకు ఫిజియోథెరపీ చేయడం జరుగుతుందని, భవిత సెంటర్ లో దివ్యాంగ విద్యార్థుల సంఖ్య పెంచాలని కలెక్టర్ సూచించారు. భవిత సెంటర్ లో చదివే దివ్యాంగ విద్యార్థులకు ప్రతి సంవత్సరం ప్రభుత్వం 5 వేల రూపాయల స్కాలర్ షిప్ అందించడం జరుగుతుందని, దీనిని ప్రతి ఒక్క దివ్యాంగ విద్యార్థులకు అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ , జిల్లా విద్యాశాఖ అధికారి శారద, ఎం.ఈ.ఓ సురేందర్ కుమార్ , ఎస్.ఓ కవిత, ఐ.ఆర్.పి లు సంధ్య రాణి, రజిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు రాహుల్, ప్రియాంకలకు ప్రత్యేక ఆహ్వానం

## ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో కలిసి ఎంపీ గడ్డం వంశీకృష్ణ నేతృత్వంలో ప్రతినిధి బృందం భేటీ

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), డిసెంబర్ 3:** తెలంగాణ అభివృద్ధి దిశగా కీలక మలుపుగా భావిస్తున్న "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025"కు దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షించేలా ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్లలో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ గారు నేడు న్యూఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ భేటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, అలాగే తెలంగాణకు చెందిన పలువురు ఎంపీలు, నేతలు భాగస్వాములయ్యారు. రాష్ట్ర అభివృద్ధి పరమావధిగా ప్రభుత్వం చేపడుతున్న మహత్తర కార్యాచరణను జాతీయ నాయకత్వానికి వివరించడమే కాకుండా, తెలంగాణ భవిష్యత్తు పట్ల ఉన్న సంకల్పాన్ని స్పష్టంగా తెలియజేసిన సమావేశంగా ఇది నిలిచింది. డిసెంబర్ 8%-%9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగే ఈ గ్లోబల్ సమ్మిట్‌లో పరిశ్రమలు, పెట్టుబడులు, మౌలిక వసతుల విస్తరణ, ఆధునిక పట్టణాభివృద్ధి, సాంకేతిక పురోగతి, ఉపాధి విస్తరణ వంటి విభిన్న రంగాలను ప్రపంచ వేదికపై ప్రదర్శించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ సందర్భంలో ప్రతినిధి బృందం రూపొందించిన "తెలంగాణ రైజింగ్ 2047" విజన్ డాక్యుమెంట్ పై రాహుల్, ప్రియాంకలకు విపులంగా



వివరణ ఇచ్చారు. రాష్ట్ర సామర్థ్యాలు, భూభౌగోళిక ప్రయోజనాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందించిన పెట్టుబడి వాతావరణం వంటి అంశాలను ఇందులో ప్రతిబింబించినట్లు ఎంపీ వంశీకృష్ణ తెలిపారు. సమ్మిట్ ద్వారా తెలంగాణను భారతదేశంలోనే కాదు, అంతర్జాతీయ ఆర్థిక వేదికల మీద కూడా అత్యంత శక్తివంతమైన పెట్టుబడి గమ్యస్థానంగానిలపాలన్నసంకల్పాన్నిప్రభుత్వంపునరుద్ఘాటించిందనిఆయన పేర్కొన్నారు. జాతీయ నాయకుల పాలుపంచుకోవడం సమ్మిట్‌కు మరింత విశ్వసనీయత, మద్దతు, అంతర్జాతీయ దృష్టిని అందించనుందని వంశీకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని**

**పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్**

**హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, జిల్లా ఎన్నికల వ్యయ, సాధారణ పరిశీలకులు**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ 03: (ప్రజాజ్యోతి):** పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లాల కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్, వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ కుముదిని మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు అందేలా రిటర్నింగ్ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి ప్రలోభాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు. నామినేషన్ల గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ల పై ముద్రణ నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. సింగిల్ నామినేషన్ వచ్చిన గ్రామాలు ఉంటే అండర్ టేకింగ్ తీసుకోవాలని, సర్పంచ్ పదవుల వేలం ప్రక్రియ ఎక్కడ జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఓటర్ స్లిప్పుల పంపిణీకి షెడ్యూలు తయారు చేయాలని, ఓటు ప్రాముఖ్యత పై



అవగాహన కల్పించేందుకు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూలి గ్రామ పంచాయతీ ఎన్నికలకు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అవసరమైన మేర అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పోలింగ్ సిబ్బంది శిక్షణ, పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో 6 అంతర్ జిల్లాల చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. సమావేశంలో డీఆర్డీఓ శేషాద్రి, డీపీఓ షరీపుద్దిన్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, నోడల్ అధికారి నవీన్, ఏవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులు వీరే

**రామగిరి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి) :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులను నేరుగా రాజకీయ పార్టీలు నిలబెట్టకున్న, బలపరుస్తుంటాయి. ఈ నేపథ్యంలో మొదటి విడతలో రామగిరి మండలంలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను వివరాలను ఆ పార్టీ మండల అధ్యక్షుడు శంకేశి రవీందర్ ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ మంథని ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాలతో సర్పంచ్ అభ్యర్థులను ఎంపిక చేసినట్లు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శెంకేషి రవిందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేని కుమార్ యాదవ్‌లు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. నాగేపల్లి – కొండవేన దివ్య సుధాకర్, పన్నూర్ – అల్లం పద్మ తిరుపతి, రత్నాపూర్ – పల్లె ప్రతిమ పీవీరావు, బేగంపేట్ – మంథని చంటి, నవాబ్‌పేట్ – గాజుల స్వరూప, లద్నాపూర్ – మేడగోని రాజన్న, ఆదివారంపేట – కాంపెల్లి మధు, లొంక కేసారం – ఎండీ. తస్లీం, జల్లారం – జూల రాజేశ్వరి రాములు (రాజారామ్ ), ముస్త్యాల – సుంకరి మహెందర్, సుందిళ్ల – గర్రెపల్లి సదానందంలను ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా బరిలోకి నిలిపారు.

# వార్డు సభ్యునిగా న్యాయవాది ఏకగ్రీవం

**చొప్పదండి, డిసెంబర్ 3 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం



కాట్నపల్లి గ్రామపంచాయతీ 5వ వార్డు సభ్యులుగా సీనియర్ బిజెపి నాయకులు, న్యాయవాది రామగిరి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2వ వార్డు సభ్యురాలిగా కట్టెకోల మాధవి, 7వ వార్డు సభ్యురాలిగా దుర్గం జ్యోతి కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రామగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# రెజ్లింగ్ పోటీలలో బంగారు పతకం

**చొప్పదండి, డిసెంబర్ 3 ( ప్రజా జ్యోతి):**

కామారెడ్డి లో ఈనెల 1 నుండి 3 వరకు జరిగిన ఎస్ జి ఎఫ్ జిల్లా



స్థాయి, అండర్-14 , రెజ్లింగ్ పోటీలలో చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థి ఎన్. సిద్దు( 8 వ తరగతి) బంగారు పతకం , ఎ. వరుణ్ తేజ, (7వ తరగతి) కాంస్య పతకం గెలచుకున్నారు. వచ్చే జనవరి నెలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు బంగారు పతకం గెల్చుకున్న ఎన్. సిద్దు ఎంపికయ్యాడు. ఈ క్యాడేట్స్ ను, రెజ్లింగ్ కోచ్ వంశీ కృష్ణను, పిఈటి సుమన్, విక్రమ్ లను, పాఠశాల డైరెక్టర్ కర్నల్ రాజా దత్త, ప్రిన్సిపాల్ వి. లింగయ్య అభినందించారు.

# వార్డు సభ్యులుగా యువకులు ఏకగ్రీవం

**రామడుగు, నవంబర్ 03(ప్రజా జ్యోతి) :**

యువత స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎజెండా ఎగరవేస్తున్నారు. ముఖ్యంగా



రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా బేడ బుడగ జంగం (ఎస్సీ) కులానికి చెందిన తూర్పాటి అనిల్ నాల్గవ వార్డు ఏకగ్రీవం, కల్లెం సాయి కుమార్ మూడో వార్డు ఏకగ్రీవం దిశగా ముందడుగు వేశారు. ఈ సందర్భంగా యువకులు అనిల్, సాయి మాట్లాడుతూ మమ్ములను ఆదర్శంగా తీసుకొనియువకులురాజకీయాల్లోకిరావాలని లుపునిచ్చారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్నందున వార్డుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఏకగ్రీవమైన వార్డు సభ్యులకు బేడ బుడగ జంగం కులస్తులు, నాయకులు సంబరాలు నిర్వహించుకున్నారు.

# కమ్మరిపేట తండ సర్పంచ్ గా ఏకగ్రీవం

**కొనరావుపేట: డిసెంబర్.03(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో





కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపే అభ్యర్థి సర్పంచ్ గా గెలుపొందారు. కోనరావుపేట మండలంలో ఊరు తండా గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచ్ గా ఇస్లావత్ మంజుల ఏకగ్రీవంగా ఎన్నుకోగా, 6 గురు వార్డు సభ్యులు లు ఏకగ్రీవవంయర్యాం. గ్రామపంచాయతీ ఏర్పాటు జరిగిన రెండోసారీ జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 352 జనాభా గలిగిన ఊరు తండా వాసులు తండాలో అభివృద్ధి జరిగేందుకు ఏకతాటిపైకి వచ్చి సర్పంచ్ తోపాటు వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఎన్నికైన సర్పంచ్ ఇస్లావత్ మంజుల మాట్లాడుతూ. తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న తండావాసులకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు తండాను మండలంలోని అభివృద్ధి పథంలో ముందుంచుతమన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ కు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాసెట్టి నాగరాజు అజీమ్ నాయకులు మానుక సత్యం శాలువాతో సన్మానం చేశారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యం,పట్టుదలతో ముందుకెళ్లాలి

## రామగుండం కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ మారుతీ ప్రసాద్

**గోదావరిఖని , డిసెంబర్ 3(ప్రజా జ్యోతి):** దివ్యాంగులు ఆత్మస్థైర్యం,పట్టుదలతో ముందుకెళ్లాలని రామగుండం కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. బుధవారం రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో మెప్మా ఆద్వర్యంలోఅంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం పొందడానికి మహిళా స్వశక్తి సంఘాల తరహాలో దివ్యా%శీ%గులు సంఘాలుగా ఏర్పడాలని సూచించారు.ఐదుగురు దివ్యా%శీ%గులు కలిసి ఒక స్వయం సహాయక సంఘం గా ఏర్పడాలని,కార్పొరేషన్ పరిధిలో ఈ తరహా 12 వికలాంగుల సంఘాలు చురుగ్గా పని చేస్తున్నాయన్నారు.పి ఎం స్వనిధి పథకం ద్వారా కూడా రుణం పొందిన చిరు వ్యాపారాలు నిర్వహించుకునే అవకాశం ఉందని తెలిపారు.దివ్యా%శీ%గులు సదరమ్ క్యాంపుకు హాజరై యు డి ఐ డి కార్డులు పొందాలన్నారు.ఈ దృవీకరణ పత్రాలు పొందడంలో ఇబ్బందులు ఎదురయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,సెక్రెటరీ ఉమా మహేశ్వర రావు,మెప్మా టి ఎం సి మౌనిక,కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు,వికలాంగుల సమాఖ్య ప్రతినిధులు సంతోష,ఉమ,సి ఓ లు పాల్గొన్నారు.



# స్టాఫ్ నర్స్ విజ్జు భాయికి 'స్టార్ పెర్ఫార్మర్' అవార్డు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 3:**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి నెలా ప్రభుత్వ ఆసుపత్రిలోని సిబ్బంది పనితీరు ఆధారంగా ప్రోత్సహించేందుకు అమలు చేస్తున్న 'స్టార్ పెర్ఫార్మర్' అవార్డు కార్యక్రమంలో, ఈ నెల విజేతగా స్టాఫ్ నర్స్ విజ్జు భాయి ఎంపికయ్యారు. సమయపాలన, రోగుల పట్ల సేవాభావం, బాధ్యతాయుత నిర్వహణ, అత్యవసర విభాగంలో చూపిన చురుకుదనం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని విజ్జు భాయ్‌ను డిసెంబర్ నెలకు ఉత్తమ ఉద్యోగిగా జిల్లా వైద్యాధికారం గుర్తించింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్, ఆర్.ఎం.ఓ డా. విజయ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ జమున, ఇతర వైద్య%-%పరామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. ఉత్తమ సేవలు అందిస్తున్న సిబ్బందిని ఇలాగే గుర్తిస్తూ ప్రోత్సాహించడం ద్వారా ఆసుపత్రి సేవల నాణ్యత మరింత మెరుగుపడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. సిబ్బంది కృషిని గుర్తించి గౌరవించే ఈ కార్యక్రమం ఆసుపత్రి పనిచేసే వాతావరణంలో సానుకూల మార్పులకు దోహదం చేస్తుందని వారు పేర్కొన్నారు.




# బడి బయట పిల్లల కొరకు సర్వే నిర్వహించండి

## డ్రాపౌట్ లేని జిల్లాగా మార్చండిసెక్టోరల్ ఆఫీసర్ శ్రీమతి శైలజ

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి ):** సిరిసిల్ల గీతా నగర్ పాఠశాలలో బుధవారం రోజు సమగ్ర శిక్ష ఉద్యోగులతో నిర్వహించిన రివ్యూ మీటింగ్ లో సెక్టోలర్ ఆఫీసర్ శ్రీమతి శైలజ సిఆర్పి లను ఉద్దేశించి మాట్లాడుతూ బడి బయట పిల్లలను బడిలో ఉండే విధంగా ప్రతి ఇల్లును ,వాడను ,ఆబిటేషన్ను ,విలేజ్ ,ను ఇటుక బట్టీలు, రైస్ మిల్లు, వర్క్ సైట్ ఏరియాలను, పూర్తిగా సూక్ష్మ సర్వే నిర్వహించాలని వారిని మెయిన్ లైన్ కు తీసుకువచ్చి బడిలో ఉండే విధంగా అవసరమైతే పోలీసు శాఖ వారిని ,అంగన్వాడిని,బాల కార్మిక వ్యవస్థ ,అధికారులను వినియోగించుకోండి సమగ్రంగా నివేదిక తయారు చేసి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ కాంప్లెక్స్ లోని సి ఆర్ పి లు పాల్గొన్నారు.



# డిజిటల్ యుగంలో ప్రతి విద్యార్థి 'సైబర్ సారధి' కావాలి

## -ఎస్ఐ రమేష్, అనూష

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి ), డిసెంబర్ 3:** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆరు వారాల "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" సైబర్ భద్రతా ప్రచార కార్యక్రమం భాగంగా మొదటి వారాన్ని 'సైబర్ సారధి' థీమ్‌తో రామగుండం పోలీస్ కమిషనరేట్ పలు విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది.గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐ రమేష్, ఎస్ఐ అనూష వికాస్ జూనియర్ కాలేజీ, శారదా నగర్ బాలికల ప్రభుత్వ జూనియర్ కాలేజీ, ఇండో అమెరికన్ స్కూల్‌లలో విద్యార్థులకు సైబర్ భద్రతపై వివరించారు.ఈ సందర్భంగా ఎస్ఐలు విద్యార్థులతో మాట్లాడుతూ 1930 హెల్ప్‌లైన్, గోల్డెన్ అవర్ రిపోర్టింగ్, పీ.ఓ.హెచ్ (%భాతీశీఏవవఎఅఅస్త్రం ాఅ ఎశీశ్రీఎ%) వంటి కీలక అంశాలు, ప్రతిరోజూ దేశవ్యాప్తంగా అందుతున్న సైబర్ ఫిర్యాదులు, వాటి వల్ల జరుగుతున్న ఆర్థిక నష్టాలు, ఇవన్నీ తగ్గించడంలో ఎఐ చాట్‌బాట్‌లు, ఎఐ ఏజెంట్లు ఎలా సహాయపడతాయో వివరించారు.సైబర్ మోసాలు జరిగినప్పుడు తొలి 1 గంట 'గోల్డెన్ అవర్' అత్యంత కీలకమని, వెంటనే 1930 కు కాల్ చేయడం వల్ల డబ్బు నిలిపివేయడం/రికవరీ అవటం సాధ్యమవుతుందని అవగాహన కల్పించారు. అదేవిధంగా %ఎఎవతీఎతీఅఎవ.శ్రశీజ.ఱఅ% లో ఆన్‌లైన్ ఫిర్యాదు నమోదు చేయడం కూడా తప్పనిసరి అని సూచించారు.విద్యార్థులకు సోషల్ మీడియా భద్రత, డేటా ప్రైవసీ, పాస్‌వర్డ్ మేనేజ్‌మెంట్, ఆన్‌లైన్ గేమింగ్ మోసాలు, ఫైనాన్షియల్ ఫ్రాడ్‌లపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు.ఎఐ, చాట్‌బాట్‌ల వినియోగంతో రిపోర్టింగ్ సమయాన్ని మరింత తగ్గించవచ్చని, భవిష్యత్ డిజిటల్ యుగంలో ఈ అవగాహన విద్యార్థులకు అత్యవసరమని తెలిపారు.**ఎస్ఐలు సూచించిన సైబర్ సేఫ్టీ గైడ్‌లైన్స్:**తెలియని లింకులు, %ూూ%లు, స్క్రీన్-షేరింగ్ యాప్‌లు నమ్మవద్దు,సోషల్ మీడియా ప్రైవసీ సెట్టింగ్స్ తప్పనిసరిగా అమలు చేయాలి, బలమైన పాస్‌వర్డ్లు, 2-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ వాడాలి, ఆన్‌లైన్ గేమింగ్, డిజిటల్ పేమెంట్స్‌లో అప్రమత్తంగా ఉండాలి, మోసం జరిగితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలి, "ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో ప్రతి విద్యార్థి సైబర్ సారధి కావాలి. తమ కుటుంబం, స్నేహితుల్లో కూడా సైబర్ అవగాహన పెంచే బాధ్యత విద్యార్థులదే" అని ఎస్ఐలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ వారియర్ సిబ్బంది, బ్లూ క్లోట్స్ బృందం, విద్యార్థులు, అధ్యాపకులు, పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.



# ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా ఏళ్ల బాల్ రెడ్డి నామినేషన్

**ముస్తాబాద్, డిసెంబర్ 3 ( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి ఏళ్ల బాల్ రెడ్డి తమ నామినేషన్ పత్రాలను మంగళవారం దాఖలు చేశారు. ఈకార్యక్రమానికి భారీగా మద్దతుదారులు హాజరయ్యారు.సింగిల్ విండో చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు మట్ట రమణ రెడ్డి, ఓరుగంటి తిరుపతి, మాజీ ఎంపీటీసీలు కుక్కల దేవేందర్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, గుండెల్ని శ్రీనివాస్ గౌడ్, గజ్జల రాజు, దుబ్బాక స్వేచ్ఛ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగుల రాజేశం, షీల ప్రశాంత్, ముచ్చిడి బాల్ రెడ్డి, అనిల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మిరుదొడ్డి భాను, ఎదునూరు భాను, తలారి నర్సింలు, మచ్చ కొమురయ్య, సద్ది మధు రెడ్డి, పార్ధసారథి పంతులు, మట్ట రాణి, యువజన నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరై తమ ఐక్యతను ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ ముస్తాబాద్ బిడ్డగా నాకు సర్పంచ్ పదవికి అవకాశం వచ్చినందుకు గర్వంగా ఉంది. మీరు మంచి మెజారిటీతో నన్ను గెలిపించి ఆశీర్వదించాలి. మేజర్ గ్రామపంచాయతీ గౌరవ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి మార్గదర్శకత్వంలో, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, విప్పు ఆది శ్రీనివాస్, మా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ఆశీస్సులతో ముస్తాబాద్ అభివృద్ధికి శ్రమిస్తాను. మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించగలరని మనవి చేస్తున్నాను" అని తెలిపారు.



# అభ్యంతరాల పరిష్కారం తర్వాతే బైపాస్ రోడ్డు భూ సేకరణ

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-బైపాస్ రోడ్డు ఎంజాయ్ మెంట్ సర్వే ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్-03:** అభ్యంతరాల పరిష్కారం తర్వాతే బైపాస్ రోడ్డు భూ సేకరణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ నిమిత్తం చేపట్టిన ఎంజాయ్మెంట్ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం బైపాస్ రోడ్డు మంజూరు చేసిందని, బైపాస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతుల అభ్యంతరాలను స్వీకరించి వాటిని పరిష్కరించిన తర్వాతే భూ సేకరణ జరుగుతుందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మెరుగైన పరిహారంతో రైతులను ఒప్పించిన తర్వాతే భూ సేకరణ జరుగుతుందని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ అండ్ బి భావ్ సింగ్, ఇన్చార్జి తహసిల్దార్ విజేందర్, సర్వేయర్ లు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**- రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని**

**-పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్**







**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), డిసెంబర్ 03:** పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి రాం రెడ్డి, ఎన్నికల సాధారణ పరిశీలకులు నరసింహారెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు అందేలా రిటర్నింగ్ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి ప్రలోభాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు.నామినేషన్ల గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ల పై ముద్రణ నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. సింగిల్ నామినేషన్ వచ్చిన గ్రామాలు ఉంటే అండర్ టేకింగ్ తీసుకోవాలని, సర్పంచ్ పదవుల వేలం ప్రక్రియ ఎక్కడ జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీకి షెడ్యూలు తయారు చేయాలని, ఓటు ప్రాముఖ్యత పై అవగాహన కల్పించేందుకు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు ఉన్నాయని, నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరుగుతుందని నిబంధనల ప్రకారం ప్రూటిని ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలో మొదటి రెండు విడుదలలో ఎక్కడ కూడా సింగిల్ నామినేషన్ మాత్రమే దాఖలైన స్థానాలు లేవని కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అవసరమైన మీద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డిసెంబర్ 6న పోలింగ్ సిబ్బంది శిక్షణ, పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. రామగుండం నుంచి పాల్గొన్న పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా మాట్లాడుతూ, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో 4 అంతర్ జిల్లాల చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ నరేందర్, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగవైకల్యం శారీరకమే కానీ మానసికం కాదు

**- అదనపు కలెక్టర్ డి. వేణు-పట్టుదలతో అంగవైకల్యాన్ని జయించాలి**

**-అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం లో పాల్గొన్నఅదనపు రెవిన్యూ కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), డిసెంబర్ -03:** అంగవైకల్యం శారీరకమే కానీ మానసికం కాదు అని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలో అదనపు కలెక్టర్ డి. వేణు పాల్గొన్నారు.అదనపు రెవిన్యూ కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ దివ్యాంగులు మనోధైర్యంతో జీవితంలో ఉన్నత శిఖరాలు సాధించే దిశగా పనిచేయాలని, జీవితంలో ఎదిగేందుకు అంగవైకల్యం అడ్డం కావద్దని, పట్టుదలతో, ఆత్మస్థైర్యంతో అంగవైకల్యాన్ని జయించాలని, దానికి అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని, అన్ని రంగాలలో రిజర్వేషన్లు, వసతులను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, దివ్యాంగులకు న్యాయపరమైన సహాయం అందించేందుకు జిల్లా లీగల్ సెల్ అథారిటీని ఉపయోగించుకుని న్యాయ సహాయం పొందాలని, ప్రతి దివ్యాంగులు సదరం క్యాంప్ హాజరై క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.దివ్యాంగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మానసికంగా దివ్యాంగులు అనే భావన నుంచి దూరంగా ఉండాలని, సామాన్యులతో పాటు అన్ని రంగాలలో విజయం సాధిస్తున్నారని, ప్రపంచ అందుల క్రికెట్ కప్ పోటీలలో విజయం సాధించి భారతదేశానికి ప్రపంచ క్రికెట్ కప్ అందించారని, పారాలింపిక్ ఒలంపిక్స్ క్రీడలలో కూడా రాణిస్తున్నారని అన్నారు.దివ్యాంగులు ఏకాగ్రతతో ఓపికతో పనులు సాధించే దిశగా కృషి చేయాలని విఫలం చెందితే నిరాశ చెందకుండా మళ్ళీ కృషి చేయాలని తెలిపారు.లోపాన్ని మరిచి పట్టుదలతో దివ్యాంగులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని , పట్టుదలతో ఉండాలని ఎవరికి తీసిపోకుండా మంచి నైపుణ్యంతో దివ్యాంగులు ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ డిఫెన్స్ లీగల్ లీడ్, ఎన్. శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్, భాను ,జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ ,డి.ఎం హెచ్. ఓ. డాక్టర్ వాణిశ్రీ, అడిషనల్ డిఆర్డిఏ శ్రీనివాస్, సూపరిండెంట్ రాజయ్య, ఎఫ్ ఆర్ ఓ స్వర్ణ లత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ కోసం మఫ్టీలో షీ టీమ్స్ నిఘా

**"సోషల్ మీడియా వాడకంలో అప్రమత్తత అత్యంత ముఖ్యం"**

**రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 3:** మహిళలు, బాలికల భద్రతను పరిరక్షించడం పోలీసు శాఖ ప్రాథమిక బాధ్యత అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలో స్కూల్స్, కళాశాలలు, ఆఫీసులు ముగిసే సమయాల్లో బాలికలు, మహిళలు అధికంగా ప్రయాణించే ప్రధాన రహదారులు, బస్టాండ్లు, కూడళ్ల వద్ద మఫ్టీ దుస్తుల్లో షీ టీమ్స్ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.సాధారణ ప్రజల మధ్య కలిసిపోయి క్షేత్ర స్థాయిలో గమనించడం ద్వారా వేధింపులు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, పోక్సో సంబంధిత ఘటనలను అరికట్టడమే తమ లక్ష్యమని తెలిపారు. మహిళలు ఎక్కడున్నా భద్రతతో ఉండేలా 24 గంటలు అప్రమత్తంగా పనిచేయడానికి పోలీసు శాఖ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.షీ టీమ్ ప్రత్యక్ష ఫిర్యాదులతో పాటు క్యూఆర్ కోడ్, వాట్సాప్, డయల్%-%100 ద్వారా కూడా సమాచారం స్వీకరిస్తుందని తెలిపారు. బాలికలు, మహిళలు ఎవరి వేధింపులు, అనుచిత ప్రవర్తన ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులకు తెలియజేయాలని సీపీ విజ్ఞప్తి చేశారు.సోషల్ మీడియా వాడకంలో నిర్లక్ష్యం, తెలియని లింకులు, స్క్రీన్–షేరింగ్ యాప్స్ వల్ల ప్రమాదాలు ఎక్కువవుతాయని, ఆన్‌లైన్ భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపు చేసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.షీ టీమ్స్ ం నవంబర్ 2025 నెలసరి నివేదిక మొత్తం స్వీకరించిన పిటిషన్లు: 68వాట్సాప్ %ు% ప్రత్యక్ష పిర్యాదులు: 15రెడ్ హ్యాండెడ్ కేసులు: 5315 **పిటిషన్లలో చేపట్టిన చర్యలు**:ఎఫ్ఐఆర్ లు: 04పెట్టీకేసులు: 04కౌన్సిలింగ్: 02హెచ్చరించి వదిలివేత: 05డీకాయ్ ఆపరేషన్లలో 60 మందికి శిక్షణాత్మక చర్యలు పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో పబ్లిక్ ప్రదేశాలు, పార్కులు, షాపింగ్ మాల్స్ వంటి ప్రాంతాల్లో షీ టీమ్స్ విస్తృతంగా డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించి మొత్తం 60 మంది ఆఖతాయిలను పట్టుకుని పెట్టీకేసులు నమోదు చేసి, తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ చేపట్టింది.53 రెడ్ **హ్యాండెడ్ కేసుల్లో చేపట్టిన చర్యలు**:పెట్టీకేసులు: 05కౌన్సిలింగ్: 26 హెచ్చరించి వదిలివేత: 22నవంబర్%-%2025లో అవగాహన కార్యక్రమాలుపెద్దపల్లి జిల్లా: 29మంచిర్యాల జిల్లా: 34మొత్తం: 63 కార్యక్రమాలుసందర్శించిన హాట్ స్పాట్స్పెద్దపల్లి జిల్లా: 117మంచిర్యాల జిల్లా: 115మొత్తం: 232 ప్రదేశాలుఅత్యవసర సహాయం కోసం షీ టీమ్స్ సంప్రదించవలసిన నెంబర్లురామగుండం కమిషనరేట్ షీ టీం: 6303923700పెద్దపల్లి జోన్ షీ టీం: 8712659386మంచిర్యాల జోన్ షీ టీం: 8712659386లేదా డయల్ 100మహిళలు, బాలికలు భద్రతగా ఉండే సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడు బాధ్యత వహించాలని, మహిళలపై నేరాలకు అసలు చోటివ్వరాదని సీపీ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు.

# మండలంలో సర్పంచ్ బరిలో 58, మంది అభ్యర్థులు.270 మంది వార్డు మెంబర్లు పోటీలో

**పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు. ఎంపీడీవో సురేష్..**



**ముత్తారండిసెంబర్ ,03 (ప్రజా జ్యోతి):**మండలంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలక్షన్లలో బరిలో 58 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని ఎంపీడీవో సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్ పదవి కొరకు 89 మంది నామినేషన్లు దాఖలు చేయగా,అందులో 31 మంది విత్ డ్రా చేసుకున్నారని ప్రస్తుతం బరిలో 58 మంది ఉన్నారని, అలాగే వార్డు సభ్యులు 311 మంది నామినేషన్ దాఖలు చేయగా అందులో 41 మంది విత్ డ్రా చేసుకున్నారని ప్రస్తుతం 270 మంది బరిలో ఉన్నారని బుధవారం రోజు పోటీలో ఉన్న సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులకు గుర్తులు కేటాయించినట్లు ఎంపీడీఓ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే పార్టీ ఉపేక్షించేది లేదు

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ

**ముత్తారం డిసెంబర్,03 (ప్రజా జ్యోతి):**కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే కారణంతో పార్టీ అధిష్టానం మేరకు ముగ్గురిని బహిష్కరిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ తెలిపారు.పోతారం గ్రామానికి చెందిన చెల్కల కిషన్, పులిగంటి రాజేశం పులిగంటి వరప్రసాద్ అనే కార్యకర్తలు గత కొద్ది రోజులుగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందుకు, పలుమార్లు గ్రామపార్టీ పెద్దలు చెప్పిన వినకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరించడంతో వారిని కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.ఇకనుండి పైవారికి,కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని అన్నారు. పార్టీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఎంతటి వారైనా సరే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను అతిక్రమిస్తే సహించేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెలిపారు.



## రాచర్ల తిమ్మాపూర్ వాసి "ఆర్మీ జవాన్ శిక్షణా "పూర్తి.

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి ):**ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పల్లె దినేష్ గౌడ్ ,ఈ సంవత్సరం ఆర్మీ అగ్ని వీరు కు ఎంపికైన విషయం తెలిసింది. నేటికీ శిక్షణా పూర్తి చేసుకుని మధ్యప్రదేశ్లోని జబల్పూర్ ట్రైనింగ్ క్యాంప్ లో మేజర్ అంజలి చే తల్లిదండ్రుల మధ్య లత, నాంపల్లి చే ప్రశంసా పత్రాన్ని అందజేశారు. నియామక పత్రం కేరళ స్టేట్ లోని రూల్స్ సౌత్ లో ఉద్యోగాన్నిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ లోని గౌడ సంఘానికి చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు ,గోప జిల్లా అధ్యక్షులు అమరేందర్ గౌడ్, బుర్ర ఉపేందర్, కొండ శ్రీనివాస్ గౌడ్ ,ముష్కం దత్తాత్రేగౌడ్ ,కదిరే రమేష్ గౌడ్ ,కొండ రమేష్ గౌడ్, తన తోటి స్నేహితులు బుర్ర ధీరజ్ ,గౌడ్ దినేష్ గౌడ్ , సాయి గౌడ్ తదితరులు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.



## రామగిరి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థుల వీరే

**రామగిరి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి) :**

రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో రామగిరి మండలంలో సత్తా చాటేందుకు కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థుల వివరాలను బుధవారం ప్రకటించారు. పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ప్రత్యక్షంగా పోటీ చేయకపోయినా, తమ అభ్యర్థులను బలపరుస్తున్న క్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు సూచనల మేరకు సర్పంచ్ అభ్యర్థుల ఎంపికను పూర్తిచేసినట్లు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. కాంగ్రెస్ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థుల వివరాలు ఇవి: నాగేపల్లి – తీగల శ్రీలత సదయ్య, పన్నూర్ – చిందం మహేశ్, రత్నాపూర్ – మట్ట రాజుకుమార్, బేగంపేట్ – దాసరి శివ, నవాబ్‌పేట్ – రొడ్డ మౌనిక కుమార్, లద్నాపూర్ – వనం రామచందర్ రావు, ఆదివారంపేట – కన్నూరి నరసింగ్రావ్, లొంకకేసారం – వీరగోని రమాదేవి శ్రీనివాస్, సుందిళ్ళ – ముస్కుల నరేందర్ రెడ్డి, కల్వచర్ల – ఒర్రె స్వరూప సదయ్య, బుధవారం పేట – కన్నూరి ఓదెలు, పెద్దంపేట్ – ఆకుల చందులను బలపరుస్తున్నట్లు ప్రకటనలో తెలిపారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కి ప్రధాని మోదీకి స్వయంగా ఆహ్వానం

### ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 3:**

తెలంగాణ అభివృద్ధిని ప్రపంచ వేదికపై ప్రదర్శించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో పెద్దపల్లి ఎంపీ డా. గడ్డం వంశీకృష్ణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర తెలంగాణ ఎంపీలతో కలిసి నేడు న్యూఢిల్లీలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని మర్యాదపూర్వకంగా కలిసి, డిసెంబర్ 8%-%9 తేదీల్లో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న సమ్మిట్‌కు ఆహ్వానించారు.తరువాత పార్లమెంటు శ్రేణుల్లో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రైల్వే%-%ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, గృహనిర్మాణ %ఢ% పట్టణాభివృద్ధి మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ గార్లను ఒదిగి కలుసుకొని సమ్మిట్ ఆహ్వాన పత్రాలను అందజేశారు.ఈ భేటీల్లో కేంద్ర%-%రాష్ట్ర సమన్వయంతో చేపడుతున్న భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలు, తెలంగాణలో మౌలిక వసతుల పురోగతి, పెట్టుబడిదారులకు అందుబాటులో ఉండే అవకాశాలు, పరిశ్రమల విస్తరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా సమ్మిట్‌లో ఆవిష్కరించనున్న "తెలంగాణ రైజింగ్ 2047 విజన్



డాక్యుమెంట్" వివరాలు కూడా కేంద్ర మంత్రులకు తెలియజేశారు.భారత ఆర్థిక చిత్రపటంలో తెలంగాణ మరింత బలంగా ఎదగాలంటే కేంద్ర%-%రాష్ట్ర భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, ఈ సమ్మిట్ దిశగా గొప్ప అవకాశాలకు దారితీయబోతుందని ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు.హైదరాబాద్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్న ఈ సమ్మిట్ రాష్ట్ర భవిష్యత్తును మలుపుతిప్పే వేదికగా నిలవనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# మండలంలోని వివిధ గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులుగా నామినేషన్ దాఖలు

**సుల్తానాబాద్, డిసెంబర్ 3(ప్రజా జ్యోతి):**

ఈనెల 17న సర్పంచ్ ఎన్నికలకు పోలింగ్ జరగనున్న నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. మండలంలోని గొల్లపల్లి గ్రామం జనరల్ మహిళకు రిజర్వ్ కావడంతో మాజీ సర్పంచ్ బండారి లావణ్య రమేష్ బుధవారం సాంబయ్య పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కుమారస్వామి కి నామినేషన్ పత్రాలను అందజేశారు. సాంబయ్య పల్లి గ్రామపంచాయతీ జనరల్ కు రిజర్వు కావడంతో మాజీ ఎంపీటీసీ సభ్యులు నామని రాజిరెడ్డి టర్నింగ్ అధికారి కుమారస్వామికి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బండారి లావణ్య రమేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు




నామని రాజిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశామని, ప్రజలు మరొకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. పలు వార్డులకు నామినేషన్లు దాఖలు చేశారు.

## వ్యాస, వక్తృత్వ పోటీలలో కోట రెసొనెన్స్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 3( ప్రజాజ్యోతి):**

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామివారి మంగళాశాసనాలతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ప్రత్యేక ప్రతిభా పోటీలో భాగంగా కరీంనగర్ జిల్లాలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి.ట్రస్మా ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల నుంచి ఆరవ తరగతి నుండి పదోతరగతివరకువిద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.కరీంనగర్ లోని కోట రెసొనెన్స్ జూనియర్ కళాశాలలో జరిగిన వ్యాసరచన, వక్తృత్వ విభాగాల్లో గణనీయ సంఖ్యలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. పూర్తయిన పరీక్షల ఫలితాలను బుధవారం విడుదల చేశారు.రాష్ట్రస్థాయి విజేతలకు బహుమతులు స్వయంగా చిన్నజీయర్ స్వామి చేతుల మీదుగా ప్రదానం చేయబడనున్నాయి.ఫలితాలను ప్రజ్ఞ వికాస్ రాష్ట్ర



అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు, కోట జూనియర్ కళాశాలల చైర్మన్‌డాక్టర్‌డి.అంజిరెడ్డిసంయుక్తంగావిడుదలచేశారు.విద్యార్థుల ు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాష్ట్రస్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

# నూతన భవితకేంద్ర భవనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**తిమ్మాపూర్ డిసెంబర్ 3 ( ప్రజా జ్యోతి ):**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ ఎం డి కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన భవిత కేంద్ర భవనాన్ని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు, అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో మాట్లాడుతూ మేము ఈ మధ్య భవిత కేంద్రాలను సందర్శిస్తున్నాము, దివ్యాంగ పిల్లలు ఉండే భవిత కేంద్రానికి రానట్లయితే తల్లిదండ్రులు మానసికంగా చాలా ఇబ్బంది పడతారు ప్రతి మండలనికి ఒక భవిత కేంద్ర నిర్మాణం జరుగుతుంది అన్నారు.



ఈ కార్యక్రమంలో ఆశ్వని తానేజ వాకాడే %బాజాదీ ×బూ%, శ్రీరాముల మొండయ్య డి ఈ ఓ, శ్రీనివాస్ రెడ్డి ఎమ్మార్వో, మల్హోత్ ఎంపీడీవో, శ్రీనివాస్ ఎంఈఓ, కృష్ణ కుమార్ డిఈ, జిల్లా సెక్టోరియల్ అధికారులు శ్రీనివాస్ ఆంజనేయులు, కృపారాణి,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రవీందర్, %×జుగ్రా% లు గణేష్,పద్మ స్పెషల్ ఎడ్యుకేటర్ సుజాత, సి ఆర్ పి అలాగే విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సమతా సేవలకు అరుదైన గౌరవం

### దుర్గం ప్రమీల-నగేష్ దంపతులకు ఘన సత్కారం

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 3: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం పెద్దపల్లి జిల్లా మహిళావికలాంగుల సంక్షేమ శాఖ నిర్వహించిన వేడుకలు ఈసారి కేవలం సాంప్రదాయ కార్యక్రమాలకే పరిమితం కాలేదుసమాజం కోసం మునిగి పనిలో పడేవారిని గౌరవించే వేదికగా నిలిచాయి.సమాజానికి అండగా నిలుస్తున్న సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయం వ్యవస్థాపకులు మార్వల్ దుర్గం ప్రమీల%-%నగేష్ దంపతులను జిల్లా అధికారులు ఘనంగా సన్మానించారు. జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, డిఆర్డిఓ, డీఎం అండ్ హెచ్ఓ, సిడిపిఓ, లీగల్ అడ్వైజర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. **సేవ అంటే పనికాదు ం ప్రాణంతో చేసే బాధ్యత**అనాథలు, వికలాంగులు, నిరుపేదలు, విద్యార్థులు మొదలైన నీడలేని వారి కోసం"మేమున్నాం" అని ముందుకు పెట్టుకునే హృదయం ం ఇదే ప్రమీల-నగేష్దంపతుల ప్రత్యేకత అని వక్తలు ప్రశంసించారు.- **సమతా గ్రంథాలయం ం నిరుపేద విద్యార్థులకు, వికలాంగులకు జ్ఞాన దీపం- సమతా ఫౌండేషన్ ం వైద్య %ద% విద్యా సేవలకు ఆదరణ- సమతా సైనిక దళ్ ం అట్టడుగు వర్గాల హక్కులకు దృఢమైన కవచం. ఈ మూడు రంగాల్లో వీరి అంకితభావం వారిని సేవాస్ఫూర్తి ప్రతీకలుగా నిలబెట్టిందని అధికారులు స్పష్టం చేశారు.**"నిలబడలేని వారికోసం నిలబడటం ఇదే మానవత్వం" ం దుర్గం ప్రమీల%-%నగేష్"ఈ సత్కారం మా పేరుకాదు%ొ% మా సేవలను నమ్మి ముందుకు నడిపిన ప్రతి జీవం కోసం చేసిన గౌరవం ఇది.వికలాంగులు, నిరుపేదలు అనాథలు, అట్టడుగు వర్గాలువారిని ఆదుకోవడం ప్రభుత్వం ఒక్కటే కాదు, ప్రతి మనిషి బాధ్యత" అని దంపతులు పేర్కొన్నారు.విద్య, వైద్య రంగాల్లో ప్రభుత్వం మరింత సేవలు విస్తరించాలని కోరుతూ "మేమున్నంత వరకు ఎవరి కన్నీరు ఒంటరిగా జారదు" అని అన్నారు."సమాజం మనకు ఇచ్చింది%ొ% తిరిగి సమాజానికే"డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన "పే బ్యాక్ టు ది




సొసైటీ" మార్గంలో నడవడం మాటలకే పరిమితం కాకూడదని సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ తమ చర్యలతో నిరూపిస్తున్నాయి.పైసలు ఇచ్చినా, భోజనం పెట్టిన అప్పటి మందమే కానీ జ్ఞానాన్ని పెంపొందిస్తే అది వాళ్ళ జీవితాలని మెరుగుపరుస్తుంది. సమాజంలో మార్పు ప్రశ్నలతో కాదు జ్ఞానంతో ప్రారంభమవుతుందని నమ్ముతూ సమతా గ్రంథాలయంను ఏర్పాటు చేసి నిరంతరం సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. **"సేవ ఆచారం కాదు, మనిషితనం"జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు:**"ఒక పుస్తకం ఒక మనిషిని మార్చగలదు%ొ% మారిన మనిషి ఒక సమాజాన్ని మార్చగలదు" అనే సందేశంతో స్థానిక సామాజిక వర్గాల్లో పఠన సంస్కృతి పునరుద్ధరణపై చర్చలు జోరుగా సాగుతున్నాయి. చిన్నారి నుండి పెద్దవరకు ప్రతి ఇంటిలో పుస్తకాల వాసన చేరితేనే సమాజం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్న అభిప్రాయం పలువురు వ్యక్తం చేస్తున్నారు.. పఠనంతో ఆలోచనా శక్తి పెరుగుతుందని, వ్యక్తిత్వ వికాసానికి దారులు తెరుస్తుందని నిర్వాహకులు చెబుతున్నారు.సమాజంలో సానుకూల మార్పులకు పుస్తక పఠనే తొలి అడుగని హితవు పలికారు. సమత గ్రంథాలయ నిర్వాహకులుదుర్గం ప్రమీల%-%నగేష్ దంపతుల సేవలు ప్రజల్లో, యువతలో, అధికారుల్లో ఓ కొత్త బాధ్యతా భావాన్ని రేకెత్తిస్తున్నాయి" అని సంక్షేమ అధికారి అన్నారు.

# కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్ నిర్వహించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

### - కోరుట్లలో అభివృద్ధి పనులకు వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్



**కోరుట్ల డిసెంబర్ 03 ప్రజాజ్యోతి:** కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో స్థానిక మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ రివ్యూ సమావేశం నిర్వహించారు. పట్టణ సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతిపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా పట్టణాల అభివృద్ధిపై ప్రభుత్వం ఎటువంటి శ్రద్ధ చూపడం లేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయంలో టియుఎఫ్ఐడిసి గ్రాంట్ పేరుతో మున్సిపాలిటీలకు నేరుగా నిధులు విడుదలయ్యాయని, ప్రతినెలా పట్టణ ప్రగతి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించేవారని గుర్తుచేశారు. ఆ నిధులతో కోరుట్ల సహా రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లో వేగంగా అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిధులను యుఐడిఎఫ్ పేరుతో చూపుతున్నప్పటికీ, గత రెండేళ్లలో కోరుట్ల మున్సిపాలిటీకి ఒక్క రూపాయి కూడా అందలేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పట్టణంలోని అనేక వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా పెరిగిపోతున్నాయని, ప్రభుత్వం తక్షణం నిధులు విడుదల చేస్తే వెంటనే పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు.పట్టణం బయట రెండుకోట్లు వెచ్చించి పార్క్ నిర్మిస్తామని ప్రభుత్వం చెబుతూనే, పట్టణ మధ్యలో ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు,డ్రైనేజీ సమస్యలను పట్టించుకోకపోవడం విచారకరమని వ్యాఖ్యానించారు. ముందుగా ఈ రెండు కోట్లను కోరుట్ల పట్టణ ప్రధాన సమస్యల పరిష్కారానికి వినియోగిస్తే మాత్రమే ప్రజలకు నిజమైన మేలు జరుగుతుంది అని ఎమ్మెల్యే సూచించారు.కేసీఆర్ హయంలో పట్టణ ప్రగతి పథకం ద్వారా తెలంగాణ పట్టణాలు అన్ని వేగంగా అభివృద్ధి చెందిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని నిధులను వెంటనే విడుదల చేసి పట్టణ సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ రివ్యూ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, డీఈ సురేష్, టౌన్ ప్లానింగ్ అధికారులు రమ్య, ప్రవీణ్, సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గుర్తుల కోలాహలం

**కోరుట్ల రూరల్ డిసెంబర్, 3,(ప్రజాజ్యోతి ప్రతినిధి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ల బరిలో ఉన్న వ్యక్తులు పోటీనుండి ఉపసంహరించుకోవడానికి నేడు చివరిరోజు కాగా కొద్ది మంది పోటీనుంచి ఉపసంహరించుకున్నారు. పోటీలో ఉన్న




అభ్యర్థులకు గుర్తులు ఖరారు కాగా కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామపంచాయతీ వద్ద నామినేషన్ వేసిన అభ్యర్థులు తమ తమ గుర్తులను తెలుసుకోవడం కోసం బారులు తీరారు.

# కరీంనగర్ సిపి, కలెక్టర్ లను మర్యాదపూర్వకంగా కలిసిన అజరోద్దీన్

**కోరుట్ల, డిసెంబర్ 03 ప్రజాజ్యోతి:**కోరుట్లకు చెందిన ముహమ్మద్ అజరోద్దీన్ కరీంనగర్ సిటీ పోలీస్ కమిషనర్ గౌస్ అలమ్,మరియు కరీంనగర్ కలెక్టర్పమేలాసత్పతి లను కార్యాలయంలో మర్యాదపూర్వకంగాపుష్పగుచ్ఛం అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.





# కాంగ్రెస్ ఖాతాలో మరో సర్పంచ్

### - యామపూర్‌లో నగేష్ ఏకగ్రీవం




**కోరుట్ల,డిసెంబర్ 03 ప్రజాజ్యోతి:** కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండలం యామపూర్ గ్రామానికి కొత్త సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కనుక నగేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ ప్రజల సంపూర్ణ మద్దతుతో ఏకగ్రీవం కావడం స్థానిక రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి మరో విజయంగా పరిగణించబడుతోంది.యామపూర్ గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామ పంచాయతీలో పారదర్శక పాలన వంటి అంశాలనుముందుంచుకుంటామని నగేష్ ఈ సందర్భంగా తెలిపారు. గ్రామంలో శాంతి,సమరస్య వాతావరణం నెలకొనడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**- జువ్వాడి నర్సింగరావు ను మర్యాదపూర్వకంగా కలిసిన నగేష్** ఏకగ్రీవంగా ఎన్నికైన వెంటనే, నూతన సర్పంచ్ నగేష్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నర్సింగరావు నగేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ తరఫున గ్రామ ప్రజల ఆశల్ని నెరవేర్చేలా నిబద్ధతతో పనిచేయాలని సూచిస్తూ, పార్టీ తరఫున సన్మానం చేశారు. గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కొత్త సర్పంచ్ నగేష్‌కు అభినందనలు తెలిపారు.

**- గ్రామ ప్రజల్లో ఆనందం:**యామపూర్ గ్రామ ప్రజలు ఏకగ్రీవ ఎన్నికను అభినందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలకు కొత్త ఊపు వస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గ్రామ పెద్దలు, యువత, మహిళలు నగేష్ ని అభినందిస్తూ స్వాగతం పలికారు.యామపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రభావం మరింతగా బలోపేతం అవుతుందనే విశ్లేషణలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి.ద

# బీర్ పూర్ మండల పంచాయతీ ఎన్నికలు

### సర్పంచ్ పదవికి 57, వార్డు సభ్యులుగా 275 మంది పోటీ

**బీర్ పూర్, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):** బీర్ పూర్ మండల పరిధిలోని గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పూర్తయింది. మండలంలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు దాఖలైన నామినేషన్లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.సర్పంచ్ నామినేషన్లు: మొత్తం 85 సర్పంచ్ నామినేషన్లు దాఖలు కాగా, పరిశీలనలో ఒకటి తిరస్కరణకు గురైంది. నరసింహులపల్లికి చెందిన ఎడ్ల సృజన నామినేషన్‌ను అధికారులు తిరస్కరించారు. 27 రెండో సెట్టు నామినేషన్లను లెక్కలోకి తీసుకోగా, తుది జాబితా ప్రకారం సర్పంచ్ పదవికి మొత్తం 57 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు.వార్డు సభ్యుల నామినేషన్లు: వార్డు సభ్యుల స్థానాలకు దాఖలైన మొత్తం 275 నామినేషన్లలో ఏ ఒక్కటీ తిరస్కరణకు గురికాలేదు. దాంతో, 275 మంది అభ్యర్థులు వార్డు సభ్యులుగా పోటీలో ఉన్నారు. ఈ మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి భీమేష్, బీర్ పూర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు.

# కొండగట్టు అంజన్న పవన్ కళ్యాణ్ బుద్ధి మార్చాలి

**– బేషరతుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి-కొండగట్టు అంజన్నను దర్శించుకున్న మంత్రి అడ్లూరి**



**మల్యాల ,డిసెంబర్ 03, ప్రజా జ్యోతి:**
కొండగట్టు అంజన్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బుద్ధి మార్చాలని, బేషరతుగా తెలంగాణ ప్రజలకు పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం కొండగట్టు ఆంజనేయ స్వామిని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన దర్శించుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కోనసీమలో విపత్తు సంభవిస్తే తెలంగాణకు ఏం సంబంధం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు బాధాకరం అని ఆయన అన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య ప్రేమ, సోదరభావం నెలకొన్న సమయంలో ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడటం సరైంది కాదన్నారు . తెలంగాణ గురించి మాట్లాడేటప్పుడు పరస్పర గౌరవం పాటించడం అవసరం అని మంత్రి విమర్శించారు. కొండగట్టు ఆంజనేయ స్వామి పవన్ కళ్యాణ్ బుద్ధి మార్చాలంటూఅలాగే పవన్ కళ్యాణ్ తప్పనిసరిగా బేషరతుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.మీ సినిమాలను తెలంగాణ ప్రజలు అపారంగా ఆదరిస్తున్నారని కళాకారులకు రెండు రాష్ట్రాల ప్రజలు చూపే ప్రేమకు సరిహద్దులుండవు. అలాంటి అభిమానుల మనసుకు నొప్పించే వ్యాఖ్యలు చేయడం తగదుఅంటూ మంత్రి మండిపడ్డారు.రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు విషయానికొస్తే ప్రభుత్వం పూర్తి కట్టుబాటుతో పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ప్రాంతాల వారీగా సమీక్షించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో తుంగూరు యువతి సంచలనం.. కాంస్య పతకం సాధించిన శృతి

**జగిత్యాల జిల్లాకు గర్వకారణంగా నిలిచిన గొల్ల పెల్లి శృతిబీ విశాఖపట్నంలో జరిగిన 28వ జాతీయ స్థాయి పోటీల్లో మెరుపులు**

**బీర్ పూర్, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):**
జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూరు గ్రామానికి చెందిన గొల్ల పెల్లి శృతి జాతీయ స్థాయిలో సత్తా చాటారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంలోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో నవంబర్ 27 నుండి 30వ తేదీ వరకు ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 28వ జాతీయ స్థాయి కరాటే పోటీలలో ఆమె కాంస్య పతకాన్ని (%దీతీశీఅఓవ వీవఋ్రీ%) సాధించారు.ఈ పోటీలలో శృతి సీనియర్స్ బ్లాక్ బెల్ట్ కుమితే (ఫైట్) విభాగంలో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాలకు చెందిన సుమారు 800 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ తరపున ఆమె ప్రాతినిధ్యం వహించారు.**అభినందనలు:**కాంస్య పతకం సాధించిన క్రీడాకారిణి శృతిని పలువురు ప్రముఖులు అభినందించారు. ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చీఫ్




అఫిషియల్ వసంత్ కుమార్, సీనియర్ కరాటే మాస్టర్లు మర్రిపెల్లి లింగయ్య, అనంతుల కాంతారావుతో పాటు జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ కరాటే అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ మరియు తుంగూరు గ్రామ ప్రజలు ఆమె భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.

# కోరుట్లలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**కోరుట్ల, డిసెంబర్ 3 ప్రజాజ్యోతి:**
అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని కోరుట్ల పట్టణంలో అత్యంత ఘనంగా, ఆత్మీయంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జిల్లా దివ్యాంగుల కమిటీ సభ్యులు, పట్టణ దివ్యాంగుల నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. దివ్యాంగుల సంక్షేమం, సామాజిక భాగస్వామ్యం, ఆత్మవిశ్వాసం పెంపు లక్ష్యంగా ఈ వేడుకను మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జరిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ రవీందర్ దివ్యాంగ మిత్రులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడుతూ అన్ని రంగాల్లో దివ్యాంగులు సకలాంగులతో సమాన అవకాశాలు పొందాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సామాజికంగా, ఆర్థికంగా, విద్యారంగంలో దివ్యాంగులు ముందుకు రావడానికి మున్సిపాలిటీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని కమిషనర్ తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం సమాజం మరింత స్పందించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వికలాంగుల కమిటీ




సభ్యులు అబ్దుల్ అజీజ్, పట్టణ దివ్యాంగుల నాయకులు ఓం ప్రకాష్, శ్రీనివాస్, నాగరాజు, ఫిరోజ్, సాయి, ఇంతియాజ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు. దివ్యాంగుల హక్కులు, అవకాశాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను భవిష్యత్తులో మరింతగా నిర్వహించాలని పాల్గొన్న నాయకులు కోరుతూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

# సనాతన ధర్మాన్ని ఎగతాళి చేస్తే క్షమించం

**- బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు**

**కోరుట్ల, డిసెంబర్ 03** ప్రజాజ్యోతి:రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హిందూ దేవతలపై చేసిన వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతున్న నేపథ్యంలో, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు తీవ్ర స్థాయిలో స్పందించారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి ఇలా చిల్లర రాజకీయ వ్యాఖ్యలు చేయడం సనాతన ధర్మాన్ని అవమానించినట్లేనని ఆయన తీవ్రంగా ఖండించారు.హిందువుల విశ్వాసాలను సరదా, వ్యంగ్యాలుగా చూస్తూ "పెల్లి కానివాళ్లకు హనుమంతుడు, రెండు పెళ్లిళ్లు చేసుకున్నవారికి ఇంకో దేవుడు, మందు తాగేవాళ్లకు వేరే దేవుడు" అంటూ మాట్లాడటం అపరాధమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ రాష్ట్రాన్ని నడపాల్సిన ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి ఇలా దేవుళ్లను వెటకారం చేయడం సరికాదు. మీ చుట్టూ ఉన్న హిందూ నాయకులు కూడా నవ్వుతూ చూడటం మించిన ధైర్యం చేయలేకపోయారు. మీరు ఎవరినైతే మొక్కాలో మీ ఇష్టం, కానీ హిందూ దేవతలను ఎగతాళి చేసే హక్కు మీకెవరు ఇచ్చారు?? అని ప్రశ్నించారు.బీజేపీతో రాజకీయ పోటీ పెట్టండి, మేము సిద్ధమే. కానీ హిందూ సనాతన ధర్మాన్ని అవమానిస్తే హిందూ సమాజం క్షమించదు అని అన్నారు. ఇప్పటికైనా వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని హిందూ సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. •

# ప్రశాంతంగా ముగిసిన రెండవ విడత నామినేషన్ల ప్రక్రియ

**- జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్**

**జగిత్యాల టౌన్, డిసెంబర్03,** ప్రజాజ్యోతి:జగిత్యాల జిల్లాలో రెండవ




విడత 7 మండలాల్లో 144 గ్రామ పంచాయతీ ఎన్నికలకు 1276 వార్డు స్థానాలకు చివరి రోజు సర్పంచ్ స్థానాలకు 941, వార్డు మెంబర్ స్థానాలకు 2927 నామినేషన్ లు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ తెలిపారు. **సర్పంచ్ స్థానాలకు:**బీర్పూర్ : 85-జగిత్యాల : 37-జగిత్యాల రూరల్ : 179-కొడిమ్యాల : 165-మల్యాల : 151-రాయికల్ : 205-సారంగాపూర్ : 119-వార్డు మెంబర్ స్థానాలకు-బీర్పూర్ : 275జగిత్యాల : 117-జగిత్యాల రూరల్ : 550-కొడిమ్యాల : 509మల్యాల : 526-రాయికల్ : 598-సారంగాపూర్ : 352-నామినేషన్లు వచ్చినట్లు తెలిపారు.

# క్రీడాకారులకు అండగా మ్యాడ శ్రీనివాస్ - 10 రోజుల పాటు భోజన సౌకర్యం కల్పించిన దాత

**బీర్ పూర్, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):**
జగిత్యాల జిల్లాలో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించే దిశగా బీర్ పూర్



మండలం తుంగూర్ గ్రామానికి చెందిన ప్రముఖ యువకుడు మ్యాడ శ్రీనివాస్ చేసిన సాయం పలువురి ప్రశంసలు అందుకుంటోంది. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సన్నద్ధమవుతున్న జిల్లా జట్టు క్రీడాకారులకు ఆయన ఉదారంగా భోజనసౌకర్యాలను కల్పించారు. రాష్ట్రస్థాయి పోటీల ప్రాక్టీస్ నిమిత్తం జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి 15 మంది కబడ్డీ క్రీడాకారులు తుంగూర్ గ్రామానికి చేరుకున్నారు. ఈ యువ క్రీడాకారుల అభ్యాసానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా, మ్యాడ శ్రీనివాస్ స్పందించి, వారికి ప్రతిరోజు (10 రోజుల పాటు) పూర్తిస్థాయి భోజన సౌకర్యాలను తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు.గతంలోనూ శ్రీనివాస్ యువతకు, క్రీడాకారులకు ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందించారని స్థానికులు తెలిపారు. గ్రామానికి వచ్చిన క్రీడాకారులను ఇలా ప్రోత్సహించడంపై తుంగూర్ గ్రామ యువకులు, తోటి క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తూ మ్యాడ శ్రీనివాస్కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఆయన ఆదర్శం మరికొందరికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# నేడు దత్త జయంతి

**జగిత్యాల టౌన్, డిసెంబర్03, ప్రజాజ్యోతిః**
జగిత్యాల పట్టణం లోని పలు అలయాలు దత్త జయంతిని



ఘనంగా నిర్వహించడానికి ముస్తాబు అయ్యాయి పట్టణం లోని సాయిబాబా ఆలయం, అయ్యప్ప ఆలయం, మార్కండేయ దేవాలయం లలో ఈ సంవత్సరం 2025 డిసెంబర్04 గురువారం రోజున ఘనంగా వేడుకలు నిర్వహించడానికి ముస్తాబు అయ్యాయి ఈ దత్త జయంతి విశిష్టత ను పండితులు శ్రీ అరూట్ల పూర్ణచంద్ర చార్యులు వివరిస్తూ దత్తాత్రేయని జన్మదినాన్ని మార్గశిర పౌర్ణమి రోజున దత్త జయంతిగా జరుపుకుంటారు. సప్తర్షులలో ఒకడైన అత్రి మహర్షి, అనసూయల కొడుకే దత్తుడు. ఈయన త్రిమూర్తులు అంటే బ్రహ్మ, విష్ణు, పరమేశ్వరుల అంశలతో జన్మించిన అవతారమూర్తి. అందునా దత్తాత్రేయుడు విష్ణువు అంశతో, చంద్రుడు బ్రహ్మ అంశతో, దుర్వాసుడు శివుని అంశతో జన్మించారని పురాణ కథనం. గురుతత్వానికి మొదటివాడు అవడంవల్ల ఈయనకు ఆదిగురువనే పేరు ఉన్నది. ఆయన ఎందరో మహా పురాణపురుషులకు, దేవతలకు జ్ఞానబోధ, సహాయము చేసిన ఉదాహరణలు వివిధ పురాణాలలో ప్రస్తావించబడ్డాయి. అత్రి మహర్షి అతి ఘోరమైన తపస్సు చేయగా త్రిమూర్తులు సాక్షాత్కరించి వరాన్ని కోరుకోమంటారు. అత్రి మహర్షి ఆ త్రిమూర్తులనే తనకు పుత్రుడుగా జన్మించి సమస్త ప్రజలకు సర్వదుఃఖాలను పోగొట్టగల మహాయోగాన్ని అనుగ్రహించమని కోరుకుంటాడు. ఇది ఇలా ఉండగా అనసూయాదేవి సుమతి అనే పతివ్రత వలన సూర్యోదయం ఆగిపోగా, ఆమెకు నచ్చజెప్పి సూర్యోదయాన్ని తిరిగి జరిగేలా చేస్తుంది. ఈ కార్యానికి సంతోషించి త్రిమూర్తులు వరాన్ని ప్రసాదించగా మరల తన భర్తకోరిన వరాన్నే కోరుతుంది. ఆ వ్రత ఫలితంగా మార్గశిర పౌర్ణమి రోజు సద్యోగర్భంలో అనసూయాత్రులకు దత్తాత్రేయుడు త్రిమూర్తుల అంశతో జన్మించాడు. ఆ బాలునికి మూడు తలలు ఆరు చేతులు ఉన్నాయి. అతని సతీమణి అనఘాదేవి. అనఘ అనగా పాపము లేనిది పాపము మూడు విధాలు మనసు తో, బుద్ధితో, ఇంద్రియములతో, మూడు విధాల పాపములు పోగట్టునది అనఘ. దత్తుని రూపంలో అంతరార్థం: : శ్రీ దత్తమూర్తి మూడు శిరస్సులతో, ఆరుభుజములతో, ఆయుధములతో, నాలుగు కుక్కలతో, ఆవుతో ఉన్నట్టు చిత్రించబడి ఉంటుంది. వీటికి గల అర్థాలను పరిశీలిస్తే ౣ మూడు శిరస్సులు: బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు, సృష్టి, స్థితి, లయములు, ఓంకారములోని అ, ఉ, మ లు త్రిమూర్త్యాత్మక పరబ్రహ్మము. నాలుగు కుక్కలు: నాలుగు వేదములు ఇవి. దత్తమూర్తి సకల వేదవిజ్ఞానమును అధిగమించిన జ్ఞానసాగరుడు. ఆవు: మనసే మాయాశక్తి. సంకల్ప, వికల్పములకు, సుఖదుఃఖములకు కారణమైన మాయను యోగబలముచే శ్రీదత్తమూర్తి కామధేనువుగా మార్చాడు. మాల: అక్షరమాల, సర్వమంత్రమయము, సమస్త వైఖరి, వాగ్జాలమునకు, సాహిత్యసంగీతములకు సర్వ వ్యవహారములకు మూలము. త్రిశూలము : ఆచారము, వ్యవహారము, ధర్మార్థ కామముల సంపుటి. చక్రము: అవిద్యా నాశకము, ఆత్మావలోకన, సామర్థ్యమును, వివేకమును కలుగచేయును. డమరు: సర్వవేదములు దీనినుంచి ప్రాదుర్భవించినవి. కమండలము: సమస్త బాధలను పోగొట్టును. శుభములను సమకూర్చును. దత్త తత్వం: దత్తం దత్తం పునర్దత్తం యోవదేత్ భక్తి సంయుతః !తస్య పాపాని సర్వాణి క్షయం యాంతి న సంశయః !!దత్తాత్రేయుని భక్తితో స్మరిమ్చినవారికి సమస్త పాపములు నశిస్తాయి. దీనిలో సందేహం లేదని' దత్త హృదయం 'లో చెప్పబడింది. దత్తాత్రేయుడు కేవలం స్మరణ మాత్ర సంతుష్టుడు. తీవ్రమైన పూజాదికాలు చేయకపోయినా అన్యధా శరణం నాస్తి త్వమేవ శరణం మమ అనే పవిత్ర భావనతో, భక్తితో దత్త, దత్త అని స్మరిస్తే చాలు, ఏదో ఒక రూపంలో వచ్చి, రక్షించి కోరిన కోరికలు తీర్చుతాడని నమ్మకం. శ్రీభాగవతగ్రంథమునందుప్రథమస్కంధ, తృతీయాధ్యాయ ంములోభగవంతుని21అవతారములలో ఆరవ అవతారం దత్తాత్రేయుని అవతారమని చెప్పబడింది. దత్తాత్రేయుడు మాయా ప్రభావితులై దారి తప్పుతున్న మానవులకు జ్ఞానబోధనలకు, ఆచారవ్యవహారాల అనుసరణకు, ధర్మాధర్మ విచక్షణకు, శిష్ట రక్షణతోబాటు, మానవాళి విధ్యుక్త ధర్మాల ప్రబోధకే దత్తుడు పెద్దపీట వేశాడు. అందుకే ఆయన బోధగురువుగా మన్ననలను పొందారు. దత్తావతార ముఖ్యోద్దేశం భిన్నత్వంలో ఏకత్వసాధన. అన్ని సాధనలను ఏకంచేసి, తనలో కలుపుకోవడమే ఈ అవతార తత్వం. విష్ణువు ధరించిన అనేక అవతారాలలో ఎంతో సనాతన మైనది, విలక్షణమైనది దత్తావతారం. కర్మ, భక్తి, జ్ఞానాలను ఒక్కొక్క దానిని ఒక్కొక్క యోగంగా మలచి, వాటినన్నింటినీ జ్ఞానంతో సంలీనం చేసి, సాధకులను బ్రహ్మజ్ఞాన విధులుగా పరిగణింపజేస్తాడు సాధనలో పరిపూర్ణ స్థితిని అందుకునేటట్లు అనుగ్రహిస్తాడు. దత్త సాంప్రదాయం సంసారంలో ఉంటూనే, స్వధర్మపాలనచేసుకుంటూ తరించవచ్చని, ముక్తినిసాధించవచ్చని తెలుపుతుంది. దత్తునిది జ్ఞానతత్వం. ఆయన బ్రహ్మవిద్యను, శ్రీవిద్యను, యోగ విద్యను లోకానికి ప్రసాదించిన విశ్వగురువు. దత్తుడు బ్రహ్మకు వేదవిద్య, మంత్రవిద్య, బ్రహ్మవిద్యలను ఉపదేశించాడు. అలాగే ప్రహ్లాదునికి ఆధ్యాత్మిక విద్య, వశిష్టునికి యోగవిద్య, పరశురామునికి శ్రీవిద్య, కార్తవీర్యునికి ఆత్మవిద్య, అలర్కునికి యోగవిద్య ఇలా ఎంతో మంది మహానుభావులకు జ్ఞానామృతాన్ని పంచాడు. ఇందులో సంతులు, సాధువులు, అవధూతలెందరో ఉన్నారు. దత్త జయంతికి ఒక విశిష్టత ఉంది. ఆకాశంలోని నక్షత్ర మండలంలో దత్తుడు జన్మించిన మార్గశిర మాసంలో పూర్ణిమనాడు మానవులు నివసించే భూమి తిరుగుతూ, తిరుగుతూ, విశ్వాంతరాళంలో దత్తుని స్థానానికి అతి సమీపంగా వస్తుంది. ఆ సమయానికి సూర్యచంద్రులతో బాటు, మానవులు కూడా ఒకే సరళరేఖలో దత్తునికి చేరువగా ఉంటారు. అందువల్ల దత్తజయంతి నాడు అసంకల్పితంగా మానవులలోనికి దత్తశక్తి ప్రవేశిస్తుంది. ఆ రోజు దత్తుని విశేషంగా పూజించినవారు వారి అనుగ్రహానికి పాత్రులు కాగలుగుతారు అని తెలిపారు.

## టిఎస్జేయూ కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ గా గట్ల శ్రీనివాస్ నియామకం

**- టిఎస్జేయూ జిల్లా అధ్యక్షుడు డా. పేట భాస్కర్**

**కోరుట్ల,డిసెంబర్ 03 ప్రజాజ్యోతిః**
తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ కోరుట్ల నియోజకవర్గ నూతన కన్వీనర్ గా గట్ల శ్రీనివాస్, కో- కన్వీనర్లు గా బెజ్జారపు వినోద్, దూది గణేష్, ఫిరోజ్ ఖాన్ లను నియామించినట్లు టిఎస్జేయూ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా. పేట భాస్కర్, ప్రధాన కార్యదర్శి జోరిగే శ్రీనివాస్ లు ప్రకటించారు. బుధవారం మెట్ పల్లి పట్టణంలోని టిఎస్జేయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు పేట భాస్కర్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనలో వారి సమస్యలు పరిష్కారంలో టిఎస్జేయూ




ముందుంటుందని అన్నారు. గతంలో వున్న నియోజకవర్గం కమిటీ నాయకులు జిల్లా కమిటీ లోకి వచ్చినందున నూతన కమిటీ వేసినట్లు అన్ని మండలాల్లో నూతన సభ్యత్వాలు, కమిటీ లు వేశాక పూర్తి కమిటీ వేయనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో టిఎస్జేయూ నాయకులు కొయల్కర్ రమేష్, దికొండ మురళి, పండిత్ రాజేందర్, తరి రాజశేఖర్, బోడ దివాకర్, జి రమేష్, రావిరాజ్, శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**- హిందు దేవతలపై అనుచిత వ్యాఖ్యలకు కోరుట్ల బీజేపీ పట్టణ శాఖ తీవ్ర ఆగ్రహం**

**కోరుట్ల, డిసెంబర్ 3 ప్రజాజ్యోతిః**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఇటీవల కొత్తగూడెం బహిరంగ సభలో హిందు దేవి దేవతలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కోరుట్ల పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన కేంద్రంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరి ముఖ్యమంత్రిపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్టపెల్లి సాగర్ లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్లను కించపర్చేలా మాట్లాడటం సిగ్గుచేటు. ప్రభుత్వం యొక్క అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తి ప్రజల విశ్వాసాలను దెబ్బతీసేలా మాట్లాడకూడదు. వెంటనే హిందు సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలి. ఇలాంటి వ్యాఖ్యలు భవిష్యత్తులో మళ్లీ చేస్తే తీవ్ర నిరసనలను ఎదుర్కొంటారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా నాయకులు సూదవేని మహేష్, తిరుమల వాసు, పోతుగంటి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ మడవేని నరేష్, ఉపాధ్యక్షులు తోట రాజేశం, ముల్క ఆంజనేయులు, మైధాం సత్యనారాయణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్.అక్మల్, బీజేవైఎం నాయకులు సాదిగే మహేష్, బీజేవైఎం అధ్యక్షులు కళ్ల సాయి చందు, పట్టణ ప్రధాన కార్యదర్శి గోనెల రాజశేఖర్, తదెలా ప్రశాంత్, ఆకుల ఆనంద్, పంబల్ల అజయ్ ప్రేమ తదితర బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న స్వామి జాతర

**జగిత్యాల రూరల్, డిసెంబర్ 03,ప్రజాజ్యోతిః**జగిత్యాల రూరల్



మండలంవంజరపల్లే గ్రామంలో ఐల్నేని మల్లన్న స్వామి జాతర, బోనాల కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. వారి వెంట వంజిరిపల్లె మాజీ సర్పంచ్ చేకుంట రజిత గంగారాం ,గ్రామ శాఖ అధ్యక్షులు మోత్కు తిరుపతి,సీనియర్ నాయకులు పావునక్క రవి,పులి మల్లేశం గౌడ్ గడ్డం గంగారెడ్డి యాదవ సంఘం అధ్యక్షులు ఎక్కల్ దేవి ధర్మయ్య పోచంపల్లి శ్రీనివాస్ కుడుకల రాజేశం మోత్కు దశరథం,ఒగ్గు పూజారి రాజు, తిరుపతి గౌడ్ మోత్కు లింగారెడ్డి రజిత తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ అభ్యర్థుల బరిలో జోష్

**- 23 గ్రామాలలో 82 మంది సర్పంచ్ అభ్యర్థులు - 360 వార్డు సభ్యులు**

**- 53 మంది వార్డు సభ్యులుగా ఏకగ్రీవ ఎన్నిక**

**- ఈ ఎన్నికలో మహిళా ఓట్లు నిర్ణయాత్మకం**

**మల్లాపూర్ డిసెంబర్ 03,ప్రజాజ్యోతి:**
మల్లాపూర్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి వేడెక్కింది. మండలంలోని 23 గ్రామపంచాయతీ ఎన్నికల భాగంగా ఏడు క్లస్టర్లుగా విభజించాగ,సర్పంచ్ పదవికి 127 మంది సభ్యులు నామినేషన్లు వేయగా,పరిశీలన అనంతరం 47 మంది ఉపసంహరించుకోవడంతో 82 మంది సర్పంచ్ అభ్యర్థులు తుది బరిలో నిలిచారు. ప్రతి గ్రామంలోనూ అభ్యర్థుల ప్రచారం ఊపందుకుని ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కుతోంది. వార్డు సభ్యుల స్థాయిలో కూడా పోటీ తీవ్రత పెరిగింది. మండలవ్యాప్తంగా 413 మంది వార్డు సభ్యులుగా నామినేషన్లు దాఖలయ్యాయి. పరిశీలన,ఉపసంహరణల అనంతరం 53 మంది ఏకగ్రీవంగా ఎన్నిక కాగ,మిగిలిన 360 వార్డు సభ్యుల మధ్య గట్టి పోటీ నెలకొనుందని తెలుస్తుంది. ఈసారి వార్డు సభ్యుల పోటీ మరింత ఉత్కంఠభరితంగా సాగనుందనే అభిప్రాయం స్థానికుల్లో వ్యక్తమవుతోంది.

**మహిళా ఓట్లే తుది తీర్పు**

**అభ్యర్థుల ప్రచార దృష్టి మహిళలవైపు**ఈసారి గ్రామాల్లో సర్పంచ్ పదవికి బరిలో దిగిన అభ్యర్థులు తమ ప్రచార వ్యూహాన్ని స్పష్టంగా మహిళా ఓట్లపై కేంద్రీకరిస్తున్నారు. గత ఎన్నికలలో మహిళలు చూపిన ఓటింగ్ శాతం,ఫలితాలను ప్రభావితం చేసిన తీరు,ఇవన్నీ ఈసారి కూడా కీలక పాత్ర పోషించనున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అందుకే అభ్యర్థులు ఇంటింటికీ వెళ్లే ప్రచారంలో మహిళల సమస్యలు,వారి కోసం చేపట్టే అభివృద్ధి హామీలను ముందుకు తెస్తున్నారు. తుది విజయం,పరాజయాలకు మహిళా ఓట్లే నిర్ణయాత్మకమవుతాయని గ్రామాల్లో చర్చ నడుస్తోంది.